కేసీఆర్ పదేండ్ల పాలన స్వర్ణ యుగం

కేసీఆర్ జన్మదినం సందర్భంగా ముషీరాబాద్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

పద్మారావు నగర్ లో కేక్ కట్ చేసిన పవన్ కుమార్ గౌడ్, బాల్‌రెడ్డి, వెంకటేశన్ రాజు, తదితరులు

- కేసీఆర్ పుట్టిన రోజు సంబురాల్లో ఎమ్మెల్యేలు
- అంబరాన్నంటిన కేసీఆర్ జన్మదిన వేడుకలు
- పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు.. వివిధ ఆలయాల్లో పూజలు

కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గోపాల్

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కేక్ కట్ చేస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

కేసీఆర్ కప్ 2024లో విజేతలుగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్

బౌద్ధనగర్ పార్క్ లో మొక్కను నాటిన కార్పొరేటర్ శైలజ, బీఆర్ఎస్ శ్రేణులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/సనత్‌నగర్/ముషీరాబాద్ఫిబ్రవరి 17: తెలంగాణ అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా పలు నియోజకవర్గాల్లో అన్నదానాలు, వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించి కేసీఆర్ నిండు నూరేండ్లు వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం పలు పాఠశాలలు, అనాథాశ్రమాల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్ల పాలన స్వర్ణ యుగంగా కొనసాగిందని కొనియాడారు. ఆయన కారణ జన్ముడని పేర్కొన్నారు.

రాంనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపాల్ హాజరై కేక్ కట్ చేసిన అనంతరం పండ్లు పంపిణీ ప్రారంభించారు.

బీఆర్ఎస్ కవాడిగూడ ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ ఆధ్వర్యంలో దోమలగూడలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. భోలకపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవునితోట శివాలయంలో ఎమ్మెల్యే గోపాల్ అభిషేకం నిర్వహించారు.

ముషీరాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు శివముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోపాల్ పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

గాంధీనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే గోపాల్ హాజరై ముక్కలను నాటారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఎమ్మెల్యే హాజరయ్యారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఓయూలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కేసీఆర్ కప్ 2025 బహుమతులు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో అందజేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసయాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి, మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు, నిరుద్యోగులకు పోటీపరీక్షల పుస్తకాలను పంపిణీ చేశారు. టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50వేల నగదు, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.25వేలు, ట్రోఫీలను ప్రదానం చేశారు. బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్, నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ జట్టుకు రూ.30వేలు రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేల నగదుతో పాటు ట్రోఫీని ప్రదానం చేశారు.

సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతాఫల్‌మండిలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు.

అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహించారు.


విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

పోటీ పరీక్షల అభ్యర్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న ముఠా జయసింహ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17: నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహా అన్నారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు మిద్దె సురేశ్‌ఆధ్వర్యంలో చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

తిరుమలగిరిలో అన్నదానం చేస్తున్న బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్

కార్పొరేటర్ హేమలత ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నాగేష్ ముదిరాజ్

పహాడి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మొక్క నాటుతున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసీన్


నామాలాగుండు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ హేమ, తదితరులు

రామ్‌గోపాల్‌పేట బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో

పికెట్ చౌరస్తాలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీతాఫల్‌మండిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు

పికెట్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏఎల్ ఆనంద్ ఆధ్వర్యంలో..

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 17: టిఎస్ఎస్ పిడిసిఎల్ అజామాబాద్ డివిజన్ 11కెవి బాలాజీ నగర్, ఎల్ ఎన్ నగర్ పీడర్ల పరిధిలో విద్యుత్తు లైన్ ల మరమ్మతుల కారణంగా మంగళవారం (నేడు) విద్యుత్ సరఫరా డివిజన్ ఏడిఏ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి 2 గంటల వరకు బాలాజీ నగర్ పీడర్ పరిధిలోని బాలాజీ నగర్, అంబర్ నగర్, లలిత నగర్, రాంనగర్ గుండు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. 12 గంటల నుండి 1.30 గంటల వరకు ఎల్ ఎన్ నగర్ పీడర్ పరిధిలోని వారసిగూడ, అంబర్ నగర్, అశోక్ నగర్ నాలా, పుల్లయ్య బావి ప్రాంతాల్లో ప్రతి సరఫరా ఉండదు

నాగమయ్య కుంట బస్తీ అధ్యక్షుడిగా సాయిలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 17: అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్య కుంట బస్తీ అధ్యక్షునిగా నాలుగోసారి కే.సాయిలు ఎన్నికయ్యారు. పోమవారం జరిగిన బస్తీ అధ్యక్ష ఎన్నికల్లో కే. సాయిలు, శ్యామ్, ఎర్రోళ్ల సతీష్ పోటీ పడ్డారు. మొత్తం 700ఓట్లకు గాను 647 ఓట్లు పోలవ్వగా సాయిలుకు 261, సతీష్ 195, శ్యామ్‌కు 185 ఓట్లు పోలయ్యాయి. దీంతో సాయిలు 70 మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ నాగమయ్యకుంట బస్తీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

బన్సీలాల్ పేట్, ఫిబ్రవరి 17: బాల్యం నుండే పిల్లల్లో అంధత్వ నివారణ చర్యలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా సోమవారం గాంధీ ఆసుపత్రిలోని నేత్రవైద్య విభాగానికి సీతాఫల్ మండి, లాలాపేట్, అంబర్ పేట నుండి మూడు ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్య విభాగం హెచ్ ఓ డి ప్రొఫెసర్ కె.రవి శేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థులందరికీ కంటిచూపు, రెటీనా, మెల్లకన్ను, కనుపాప, కంటి నరాలను పరిక్షించామని తెలిపారు. మార్చి 6 వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగుతుందని ఆయన అన్నారు. నేత్ర వైద్య విభాగం సహాయ ప్రొఫెసర్ లు డాక్టర్ బైరి సుజని, డాక్టర్ ప్రావిణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

'విద్యార్థి దశలో సెల్‌ఫోన్ వాడాల్సిన అవసరం లేదు'

పాఠశాల విద్యార్థులతో డీసీపీ ఆనందర్, తదితరులు

కవాడిగూడ, ఫిబ్రవరి 17: పిల్లలు సెల్ ఫోన్ జోలికి వెళ్లకుండా శ్రద్ధగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సెంట్రల్ జోన్ అడిషనల్ డీసీపీ బి.ఆనంద్ సూచించారు. మొబైల్‌కు బానిస అయితే జీవితం ఆగమవుతుందని చెప్పారు. విద్యార్థి దశలో సెల్‌ఫోన్ వాడాల్సిన అవసరం లేదన్నారు. తల్లిదండ్రుల సమక్షంలో వారు వాడమన్నప్పుడే వాడాలని సూచించారు. సెల్‌ఫోన్ లేని పిల్లలంటే తనకెంతో ఇష్టమని చెప్పారు. వాసవి క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కవాడిగూడ చిత్రాల నర్సింహులు స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎల్లూరి నరేంద్రకుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి లయన్ కృష్ణారావులతో కలిసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో పిల్లలకు తల్లి, తండ్రి, గురువు ముగ్గురు మాత్రమే ముఖ్యమైన వారిని చెప్పారు. వారిని దాటి పోకూడదన్నారు. వారిని కాదని ఎవరు కూడా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. సొంత నిర్ణయాలు తీసుకొని ఎన్నో ఇబ్బందులకు గురైన వారిని చాలామందిని చూశానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే అదృష్టం ఈరోజు దొరికిందన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని చెప్పారు. పెద్దయ్యాక ఏమవుతారని మా గురువులు అడిగితే తాను పోలీసు అవుతానని చెప్పానని అన్నట్లే పోలీస్ అయ్యానని అన్నారు. కార్యక్రమంలో గాంధీ నగర్ ఎస్ఐ హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బ్యాచిలర్ ఆడియో అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పేథాలజీ (బీఏఎస్ఎల్పీ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏఎస్ఎల్పీ మొదటి, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలు వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

డేటా సైన్స్ డిప్లొమా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే డేటా సైన్స్ డిప్లమా కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ డేటా సైన్స్, అడ్వాన్స్ డిప్లమా ఇన్ డేటా సైన్స్ కోర్సుల మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. రీవాల్యుయేషన్ కు ఒక్కో పేపర్కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 22వ తేదీలోగా టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్ కు రూ. 1000 చొప్పున చెల్లించి 22వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

చదువుపై దృష్టి సారించాలి

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్

విద్యార్థులతో మాట్లాడుతున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్

బేగంపేట్, ఫిబ్రవరి 17: జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదోతరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రణాళికా బద్ధంగా చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సోమవారం సికింద్రాబాద్ నల్లగుట్ట (ఓల్డ్) ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆవరణలో చెత్తాచెదారం లేకుండా గ్రీనరీ ఉండేలా చూడాలన్నారు. క్రీడల కోసం పాఠశాల పరిసరాల్లో భూమి చదును చేయాలన్నారు. కిచెన్ రూమ్, మధ్యాహ్న భోజనం కోసం వండిన అన్నం, కూరను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అనంతరం క్లాస్ రూమ్‌ను సందర్శించి పిల్లలతో మాట్లాడి పరీక్షలపై అవగాహన కల్పించారు. పరీక్షలు అంటే భయం వీడి ప్రణాళికాబద్ధంగా చదివి మెరుగైన ఫలితాలుసాధించాలి అన్నారు. బాగా చదవడంతోపాటు స్లిప్ టెస్ట్‌లు రాయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీధర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ గుండప్ప, స్వరూప, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద మూక దాడిని ఖండించాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 17: చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై రామరాజ్య స్థాపన ఆర్మీ పేరిట వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది 20 మందితో కలిసి మూకుమ్మడిగా దాడి చేయడాన్ని ప్రతీపౌరుడు ఖండించాలని జై భారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అధ్యక్షత ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జై భారత్ జాతీయ కార్యదర్శి రమణమూర్తి మాట్లాడుతూ రంగరాజన్ ను బెదిరించడమే కాకుండా భయభ్రాంతులకు గురి చేశారని అడ్డువచ్చిన తన కుమారుడిపై కూడా దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వీర రాఘవరెడ్డి హిందూ ధర్మం కోసం చంపడానికైనా, చావడానికైనా సిద్ధమని చెప్పడం అంటే ప్రజల ప్రాణాలతో చేలగాటమేనని చెప్పారు. బహిరంగంగా దాడులు చేయటం ఒక సంస్కృతిగా మారిందన్నారు దీనిని మతసామరస్యం కోరే ప్రతీ ఒక్కరు ఖండించాలన్నారు . అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకర స్వామి మాట్లాడుతూ ఉన్మాదం తలకెక్కిన వీర రాఘవరెడ్డి లాంటి వ్యక్తులు రాష్ట్రంలో దేశంలో అనేక మంది ఉన్నారని అలాంటి వారిని పౌర సమాజం ఏరివేయాలని కోరారు ఈ సమావేశంలో టి పి ఎస్ కే నాయకులు జి రాములు ఎస్వీకే కార్యదర్శి ఎస్ వినాయకుమార్, ఎండీ అబ్బాస్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి టి. సాగర్, కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కృష్ణాజీ, పి.శంకర్, అనిల్‌కుమార్ వంగూరు రాములు, ఆర్.శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహిస్తున్న రమణాచారి

మాడుగుల నాగఫణి శర్మను సత్కరిస్తున్న సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్ డాక్టర్ అలేఖ్య, రమణాచారి

ముషీరాబాద్, ఫిబ్రవరి 17: కళాకారులను ప్రోత్సహిస్తున్న అరుదైన వ్యక్తి డాక్టర్ కేవీ రమణాచారి అని సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్ డాక్టర్ అలేఖ్య అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పలువురికి సత్కారం జరిగింది. ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ కేవీ రమణాచారి, మాడగుల నాగఫణిశర్మ ప్రఖులను సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ కళాకారులకు మార్గనిర్దేశం చేస్తూ కళలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. శాస్త్రీయ, సంగీత ప్రముఖులు రాఘవాచారి, హరిప్రియ, మోహనకృష్ణ, ద్వారం సత్యనారాయణ, డి.శ్రీరామమూర్తి, జానకీరాములుకు సప్తస్వర సంగీత సామ్రాట్ బిరుదు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగీత కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షుడు చెన్నారావు, వినోద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ దవాఖానలో స్కిల్ ల్యాబ్ ప్రారంభరం

బన్సీలాల్ పేట్ ఫిబ్రవరి 17: గాంధీ దవాఖానలోని జనరల్ సర్జరీ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కిల్ ల్యాబ్‌ను సోమవారం సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర ప్రారంభించారు. వైద్య విద్య అభ్యసిస్తున్న జనరల్ సర్జరీ భాగంలోని జనరల్ సర్జరీ విభాగంలోని పీజీ విద్యార్థులకు లాప్రోస్కోపీ చేయడానికి, ఆపరేషన్ అనంతరం కుట్లు వేయడానికి తగిన నైపుణ్యం నేర్పించడానికి ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, జనరల్ సర్జరీ విభాగం హెచ్ ఓడి డాక్టర్ రాజారాం, పలువురు వైద్యులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINICIPAL SENIOR CIVIL JUDGE AT : MEDCHAL, M.M.DISTRICT.
I.A.No. 525 OF 2024 IN O.S.No. 453 of 2005
Between:
1. Smt. Lateefunnisa Begum @ Lateefa Begum, W/o. Khaja Moinuddin, Age: 64 yrs., Occ: House wife, R/o. H.No. 15-10/1, Venkata Rao pet, Opp. Primary School, Venkatapuram, Secunderabad, M.M. Dist.
...Petitioner/Plaintiffs
And
Smt. A.Susheela
To
Smt. A.Susheela, W/o. A.Swamy, Age: 60 yrs., Occ: Housewife, R/o. H.No. 1-12-72/1, Behind Satya, Golnaka, Alwal, Secunderabad, M.M. District.
...Respondent / Defendants
The Petitioner her in filed I.A.No. 525 of 2024 in O.S.453 of 2005 on the file of the Court of Hon'ble Prinicipal Senior Civil Judge Medchal-Malkajigiri Dist. at Medchal. The Hon'ble Court ordered personal notice, but the notice are return also the Hon'ble Court sent notices to you also that notice returned. Hence, Hon'ble Court ordred notice through paper publication and matter posted on **20-2-2025.** Hence, may be appear personally or through engaged counsel and appear on that dau before the Hon'ble Court at 10.30 a.m. you have not appeared on that day the Hon'ble Court may be decided you absence. Hence, this notice.
(BY order of the Hon'ble Court)
J.L. RATNA KUMARI, Advocate
H.No. EWS 1093, KPHB Colony, Kukatpally, Hyderabad-500 072, Telangana.